# పిల్ల గుర్రం నదిని ఎలా దాటింది

# HOW THE LITTLE HORSE CROSSED THE STREAM


సంపాదకుడు

మింగ్ యాంగ్

చిత్రకారుడు

ఛన్ యుంగ్-చన్





అనువాదం

పోలు శేషగిరిరావు



చైనాలో ఒక కొండ ప్రాంతం. ఆ ప్రాంతంలో ఒక చిన్న ఊరు. ఆ ఊళ్ళో ఒక గుర్రపుశాల. అందులో ఎన్నో గుర్రాలు. అవి పొలం దున్నుతాయి, బండి లాగుతాయి.

ఆ గుర్రాలలో ఒక తెల్ల గుర్రానికి ఒక పిల్ల గుర్రం పుట్టింది. తల్లికి పిల్ల గుర్రం అంటే చాలా ఇష్టం.

In the stables of one mountainous village in China, there were many horses. The horses used to plough fields and pull carts.

Among the horses lived a white mare and her colt. Little Horse. The white mare loved Little Horse very much.



“ఈ గోధుమల మూటని పిండిమరకి చేర్చు,” అని ఒకనాడు అడిగింది తల్లి. వెంటనే పిల్ల గుర్రం మూటని వీపుమీద వేసికొని పరుగు తీసింది.

One day his mother asked Little Horse to take a bag of wheat to the mill. Little Horse at once set the bag on his back and trotted off to the mill.



పిల్ల గుర్రం పరుగు తీస్తూ గబుక్కున ఆగిపోయింది. ఎదురుగా ఓ నది గలగలా ప్రవహిస్తూ వుంది. అది దారికి అడ్డంగా వుంది.

Little Horse ran and he ran. Suddenly he stopped. There was a stream in front of him.



ఆ నది ఒడ్డున ఒక ఎద్దు మేత మేస్తూ ఉంది. పిల్ల గుర్రం ఎద్దు దగ్గరకు వెళ్ళి "ఎద్దుమామా, నేను ఈ నదిని దాటి అవతలి ఒడ్డుకి చేరగలనో లేదో చెప్పరూ," అని అడిగింది.

"అలాగే," అంటూ "నది లోతుగా లేదు. నేను నిన్ననే నదిని దాటి వచ్చాను," చెప్పింది ఎద్దు.

Little Horse saw a bull near the stream, and ran upto him, "Uncle Bull, can I cross the stream? I want to go to the other side."

"Oh yes!", said the bull. "The water in the stream is very shallow. I crossed it yesterday."



ఎద్దు మాటవిని పిల్ల గుర్రం నదిలో దిగబోతూ వుంది. ఇంతలో ఒక ఉడుత ఎదురుగా వచ్చి "ఆగిపో, అన్నయ్యా" అంది!

"నది చాలా లోతుగా వుంది. నిన్న నా మిత్రుడు నదిని దాటివస్తూ మధ్యలోనే మునిగి చనిపోయాడు," అని హెచ్చరించింది.

The Little Horse stepped into the water. But a squirrel came scurrying along. "Stop, Little Brother!" said the squirrel.

"The water in the stream is very deep. Yesterday my friend drowned while he was crossing it."



ఉడుత మాటవిని పిల్ల గుర్రం ఆగిపోయింది. ఏం చేయాలో తెలియలేదు.
తల్లి దగ్గరకు తిరిగి వచ్చింది.

Little Horse stopped. He didn't know what to do. So he went back to his mother.



పిల్లగుర్రాన్ని చూసి తల్లి ఆశ్చర్యపోయింది. "గోధుమల మూటని పిండిమరకు తీసుకుపోలేదేం"? అని తల్లి గుర్రం అడిగింది. "అమ్మా! దారిలో నది అడ్డం వచ్చింది. ఎద్దుమామని అడిగితే నది లోతులేదు, దాటిపోవచ్చు అన్నాడు. ఉడతేమో 'నది లోతుగా ఉంది దాటలేవు,' అంది. ఏంచేయాలో తెలియక తిరిగి వచ్చేశా," అంది పిల్ల గుర్రం.

His mother was surprised to see him. "Why haven't you taken the bag to the mill?" she asked. Little Horse replied, "There's a stream on the way. Uncle Bull said it is not deep and I could cross it. But Sister Squirrel said it is too deep, and I can't cross it. What should I do, Mother?"



"నీరు లోతుగా వుందో లేదో నీవు నదిని దాటగలవో లేదో, ఆ విషయం సొంతంగా ఆలోచించావా?" అని తల్లి గుర్రం అడిగింది. పిల్ల గుర్రం ఆలోచించలేదన్నట్లు తల అడ్డంగా వూపింది.

Mother said, "Go find out for yourself, son, whether the stream is shallow or deep."



అప్పుడు తల్లి గుర్రం అంది, “ఎద్దుమామ ఎత్తుగా వున్నాడు. అందుకే నీరు లోతు లేదని చెప్పాడు. ఉడుత చాలా చిన్నది. కొద్దిపాటి నీటిలోనైనా మునిగి చనిపోగలదు. నీ శరీరాన్ని వాళ్ళ ఇద్దరితో పోల్చుకొని చూసుకో. నది మరీ లోతుగా ఉందా, లేదా అన్నది నువ్వే తెలుసుకో నాయనా!”

She explained to Little Horse, "uncle Bull is very tall, that's why the water is shallow for him. Squirrel is so small that she can drawn in even a little water. "To find out for your self whether the stream is too deep or not, compare your height with theirs, son."



పిల్ల గుర్రం తల ఊపి వచ్చిన దారినే గబగబా పరుగుతీస్తూ పోయింది. పిల్ల గుర్రం నది ఒడ్డుకు చేరగానే ఎద్దు, ఉడుత మళ్ళీ కలిసాయి. 'నది లోతు లేదు,' అని ఎద్దూ. 'నది లోతుగా వుంది,' అని ఉడుతా పోట్లాడుకుంటున్నాయి.

Little Horse nodded his head and ran back to the stream. There were Uncle Bull and Squirrel fighting. "The river is shallow! No, the river is deep!"



ఈ సారి పిల్ల గుర్రం మనస్సులో ఏ విధమైన సందేహమూ లేదు. ఎద్దు శరీరంతోనూ, ఉడుత శరీరంతోనూ తన శరీరాన్ని పోల్చుకొని చూసుకుంది. ఆ తరువాత 'నేను ప్రయత్నించి చూస్తాను,' అంటూ నదిలో దిగి నడిచి పోయింది.

This time Little Horse has no doubt. He compared both their heights with his, and said "I'll try and see." He got into the water.



పిల్ల గుర్రం తేలికగా నదిని దాటి అవతలి ఒడ్డు చేరింది. నదిలోని నీరు ఎద్దు చెప్పినంత తక్కువ లోతుగానూ లేదు. ఉడుత చెల్లెమ్మ చెప్పినంత ఎక్కువ లోతుగానూ లేదు.

Little Horse crossed the stream easily and reached the other side. The water in the stream was neither as shallow as Uncle Bull had said, not was it as deep as Squirrel had said.



గోధుమ మూటని పిండిమర దగ్గరకు చేర్చి ఇంటికి తిరిగివచ్చిన పిల్ల గుర్రాన్ని తల్లి గుర్రం 'శభాష్!' అని మెచ్చుకుంది.

When he got back home after taking the wheat to the mill, his mother was very proud of him.



అది మొదలు పిల్లగుర్రం తనకు తెలియని పని ఏదైనా చేయవలసినప్పుడు ఇతరులను అడిగి తెలుసుకుంటూనే సొంతంగా ఆలోచించి, నిర్ణయించుకుంటుంది. ఆ ప్రకారం చేయవలసిన పని పూర్తి చేస్తోంది. ఈ విధంగా పిల్ల గుర్రం తన తెలివితేటల్ని మెరుగు పరచుకొంటూ పోతోంది.

Now, whenever Little Horse is asked to do something that he can't understand, he certainly asks others, but also think it out for himself. Then he takes up the work. That's how he is getting to be intelligent.



నది ఎక్కువ లోతుగా ఉందా, తక్కువ లోతుగా ఉందా? పిల్ల గుర్రం ఆ విషయాన్ని ఎలా తెలుసుకుంది? ఈ చిన్న కథ చదివితే ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుస్తాయి . . .

**పిల్ల గుర్రం నదిని ఎలా దాటింది**
ముద్రణ కాలం : మార్చి, 2010
ప్రతుల సంఖ్య : 3000
వెల : రూ. 22/-

దీనిని తెలుగు, ఇంగ్లీషు భాషలలో
మొదట ముద్రించిన
హైదరాబాద్ బుక్ ట్రస్ట్ సౌజన్యంతో

ప్రచురణ, ప్రతులకు :
**మంచి పుస్తకం**
12-13-450, వీధి నెం.1
తార్నాక, సికింద్రాబాదు - 500 017
ఫోన్ : 94907 46614
email : info@manchipustakam.in
website : www.manchipustakam.in

ముద్రణ: చరిత ఇంప్రెషన్స్, అజామాబాద్,
హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27678411

**మంచి పుస్తకం**

ISBN 978-93-80153-28-5